
## గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ సంకులమ్మ అమ్మవారు



స్థానిక మెయిన్ బజార్లో వెలసిన శ్రీ సుంకులమ్మ అమ్మవారి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పది రోజులు అమ్మవారికి వివిధ అలంకరణలను నిర్వహించెదరు. అందులో భాగంగానే రెండవ రోజైన మంగళవారం రోజు శ్రీ గాయత్రి మాత అలంకరణలో అమ్మవారిని అలంకరించారు. ఉదయాన్నే శ్రీ సుంకులమ్మకు అభిషేకం, అర్చన, అష్టోత్తర ము నిమ్మకాయల మాల ధారణతో పూలమాలలతో వివిధ రకాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. పూజ అనంతరం నైవేద్యం నివేదించి మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. భక్తులు ప్రతిరోజు భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు. అమ్మవారి అలంకరణను ఆలయ పూజారి నాగరాజు కుటుంబ సభ్యులు నిర్వహించేదరు.

## శ్రీ గాయత్రి మాత ఆలయంలో 2వ రోజు అమ్మవారి అలంకరణ



విభారే న్యూస్ సెప్టెంబరు 23 ఎమ్మిగనూరు..స్థానిక గీతా నగర్ లో ఉన్న శ్రీ గాయత్రి మాత ఆలయంలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు శ్రీ గాయత్రి మాతకు విశేష పూజలను నిర్వహించెదరు. అందులో భాగంగానే నవరాత్రులలో రెండవ రోజైన మంగళవారం రోజు దేవాలయంలో అర్చకులు ఆలయ ప్రధాన అర్చకులు బలకుంది నరహరి శాస్త్రి వారిచే గర్భాలయం నందు గాయత్రి మాతకు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## వాసవి మాతకు బంగారు తిలకం బహూకరణ..



విభారే న్యూస్ సెప్టెంబరు 23 ఎమ్మిగనూరు..శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో వాసవి మాతకు బంగారు రాళ్ల తిలకం (బొట్టు) కేఎం నరసింహయ్య శెట్టి అమ్మవారికి సమర్పించారు. సందర్భంగా దేవిశరన్నవరా త్రులలో సందర్భంగా వారు అమ్మవారికి బహూకరించారు. వారికి వారి కుటుంబానికి వాసవి మాత అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించా లనివాసవి మాతను కోరుకుంటూ ఆర్యవైశ్య సంఘం వారు అభినందించారు.

## శరన్నవరాత్రులలో భాగంగా రెండవ రోజు శ్రీనగరేశ్వర వాసవి మాత పూజా కార్యక్రమాలు..



విభారే న్యూస్ సెప్టెంబర్ 23 ఎమ్మిగనూరు.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ దశమి వరకు పది రోజులు శ్రీ నగేశ్వర అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం విధితవే. అందులో భాగంగానే రెండవ రోజైన మంగళవారం రోజు గర్భగుడిలోని శ్రీ నగరేశ్వర స్వామి అమ్మవార్లకు ప్రాతః కాలంలోనే ఆలయ ప్రధాన అర్చకులు రాతన గురు ప్రసాద్ వారిచే అభిషేకం అర్చన అలంకరణ విశేష పూజలను నిర్వహింతురు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన


### సమస్యలు పరిష్కారం కోసం నల్ల బ్యాడ్జీలతో ఉద్యమం అక్టోబర్ 5 వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగింపు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 23-: ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ప్రభుత్వానికి కోరింది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.భోజన విరామ సమయంలో సచివాలయాల వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ సమస్యలపై గుర్తింపు కల్పించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం మరియు నిరసన నోటీస్ అందజేయడం జరిగింది.జేఏసీ నాయకులు ఎం.గురుస్వామి, రామకృష్ణ, ఈశ్వరయ్య, మధుసూదన్ రెడ్డి, సంపత్ కుమార్, యజ్ఞేశ్, పద్మావతి, ప్రభావతి తదితరులు రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటూ డైరెక్టర్ కు నోటీసు సమర్పించారు.ప్రధాన సమస్యలలో ఇంటింటికి నిర్వహించే సర్వేలు, ఇతర అదనపు పనుల నుండి విముక్తి, సీనియారిటీ జాబితాల విడుదల, ప్రమోషన్లు, పారదర్శక బదిలీలు, అరియర్స్, నేషనల్ ఇంక్రిమెంట్లు, మరియు క్రమబద్ధీకరణ ఆలస్యాల పరిష్కారం ఉన్నాయి.జేఏసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నేటి నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని, అక్టోబర్ 1వ తేదీన సామాజిక పెన్షన్దారులకు ఇంటి వద్ద పింఛన్ అందించడంలో కూడా పాల్గొననుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాంబాబు, న్యామతుల్లా, శరత్, సాయి, కరీం, రహెల్ బాషా, లక్ష్మీదేవి, శ్రావణి, రామలక్ష్మి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత: జేసీ విష్ణు చరణ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 23-: నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.?సమస్యలను వేగంగా పరిష్కరించండిపీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని జేసీ, వీఆర్వోలను ఆదేశించారు. దరఖాస్తుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా, వారికి అర్థమయ్యే రీతిలో ఎండార్స్మెంట్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఉయ్యాలవాడ మండలంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని, వాటి పరిష్కారానికి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.?ఈ తనిఖీలో జేసీ విష్ణు చరణ్ పీజి ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కార విధానం, ఎండార్స్మెంట్ ఇచ్చే తీరు గురించి వీఆర్వోలకు సూచనలు చేశారు. పలు రెవెన్యూ అంశాలపై తహసీల్దార్, వీఆర్వోల కు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు

## ఆసుపత్రులు శుభ్రంగా ఉంటే అవార్డులు ఖాయం--స్వచ్ఛతే ఆరోగ్యానికి అద్దం :డీఎంహెచ్ వో



--విభారె న్యూస్, నంద్యాల, సెప్టెంబర్ 23 :జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిశుభ్రంగా ఉంటే అవార్డులు ఖాయం అవుతాయని జిల్లా డీఎంహెచ్ వో డాక్టర్ వెంకటరమణ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది పనితీరు, పరిశుభ్రత ఆధారంగా "స్వచ్ఛ పురస్కారాలు" ఇవ్వడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. నంద్యాల జిల్లాలో మొత్తం 56 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 19 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని డీఎంహెచ్ వో వెంకటరమణ వివరించారు. వాటిలో పరిశుభ్రత, పనితీరు ఆధారంగా అవార్డులు ఇవ్వనున్నారు.యర్రగుంట్ల, మోత్కూరు, టంగుటూరు, ఆకుమల్ల, కొత్తపల్లె పీహెచ్సీలు, ఆర్లగడ్డ యూపీహెచ్సీలు ప్రాథమికంగా ఎంపికైనట్లు చెప్పారు. కమిషనర్ మార్గదర్శకాల మేరకు థర్డ్ పార్టీ సభ్యులు పర్యటించి పరిశీలించనున్నారని వివరించారు.సమగ్ర పరిశీలన అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపికైన ఆసుపత్రులను ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన ఆసుపత్రులకు అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు, జిల్లా స్థాయిలో మంత్రులు, కలెక్టర్లు పురస్కారాలు అందజేయనున్నారని డీఎంహెచ్ వో వెంకటరమణ వెల్లడించారు.

## చిన్నతనం నుంచి శిఖరాల వరకు మోదీ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణ

### "శ్రమిస్తే శిఖరాగ్రాలే లక్ష్యం" బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 23-మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భాజపా ఆధ్వర్యంలో జరుగుతున్న సేవ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం బొమ్మలసత్రం ఎస్.పీ.వై. రెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు "మోదీ గారి బాల్యం ? కష్టాలు ? సాధించిన విజయాలు" అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు.నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ "మోదీ గారు ఒక సాధారణ కుటుంబంలో పుట్టి చిన్నతనంలో టీ అమ్ముతూ జీవన పోరాటం ప్రారంభించారు. కష్టాలు, ప్రతికూలతలు ఎంత ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగారు. శ్రమ, క్రమశిక్షణ, దృఢసంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని తన జీవితంతోనే నిరూపించారు. ఆయన బాల్యం నుండి ప్రధాని స్థాయికి ఎదగడం ప్రతి విద్యార్థికి ప్రేరణ కావాలి. మీరు కూడా మోదీ గారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలోని ప్రతి రంగంలోనూ కష్టపడి ముందుకు సాగితే గొప్ప స్థానాలు దక్కించుకోవచ్చు" అని తెలిపారు.అభిరుచి మధు ఇంకా మాట్లాడుతూ ? "మోదీ గారి విజయగాథ మనకు ఒక పాఠం. ఎవరూ పుట్టుకతో గొప్పవారు కాలేరు. శ్రమిస్తేనే శిఖరాలను అధిరోహించవచ్చు. చదువులోనూ, ఉద్యోగాల్లోనూ, వ్యాపారాల్లోనూ, సామాజిక సేవలోనూ మిమ్మల్ని మీరు నిరూపించండి. విజయానికి రహస్యమైది పట్టుదల. మోదీ గారిని ఒక రోల్ మోడల్గా తీసుకొని ముందుకు సాగండి" అని విద్యార్థులను ప్రేరేపించారు.కార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మీ రెడ్డి, రమేష్ బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో పార్వతి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..




విభారే న్యూస్ సెప్టెంబరు 23 ఎమ్మిగనూరు..పై పూజా కార్యక్రమాలు అన్నియుప్రతినిత్యంఆలయపూజారిరవిస్వామిఆధ్వర్యంలో నిర్వహించబడును.

## గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్: ఉపాధ్యాయులకు క్రీడా ఉత్సాహం

### నగదు పారితోషికాలతో ముగింపు ఉత్సవం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 23-: శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో దసరా సెలవుల్లో "గురు రాజా ప్రీమియర్ లీగ్ క్రికెట్" పోటీలు ఘనంగా ప్రారంభించబడినాయి. ఈ ప్రారంభోత్సవంలో నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి ట్రోఫీలు ఆవిష్కరించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు క్రీడా పోటీల నిర్వహణ వృత్తిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించడంలో ప్రేరణగా మారుతుందన్నారు. ఈ క్రికెట్ లీగ్ "టైటాన్స్", "లెజెండ్స్", "వారియర్స్" అనే మూడు జట్లుగా నిర్వహించి, విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత ప్రతిభకు నగదు పారితోషికాలు ఇవ్వబడుతాయి అని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు.ప్రారంభోత్సవం లో డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి కొద్దిసేపు బ్యాటింగ్ చేసి మ్యాచ్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "డిజిటల్ అరెస్ట్ మోసాలు నంద్యాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి--జిల్లా ఎస్పీ హెచ్చరిక"




--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి సెప్టెంబర్ 23-నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ప్రజలకు డిజిటల్ అరెస్ట్ మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల "డిజిటల్ అరెస్ట్" పేరుతో సైబర్ మోసాలు ఎక్కువగా పెరుగుతున్నట్లు ఆయన హెచ్చరించారు.ముఖ్య సూచనలు:మోసగాళ్లు పోలీసులు, సీబీఐ అధికారులు లేదా ఇతర ప్రభుత్వ అధికారులు అని నటిస్తూ వీడియో కాల్స్ చేస్తారు.పోలీసులు వీడియో ఆడియో కాల్ ద్వారా అరెస్ట్ సమాచారం ఇవ్వరు.లోన్ యాప్, ఉద్యోగ, ఆన్లైన్ షాపింగ్, క్రిప్టో షేర్, ఫేక్ ఈ-కామర్స్, ప్రేమ డేటింగ్, సోషల్ మీడియా మోసాలు పెరుగుతున్నాయి.ఓటిపీ వ్యక్తిగత గుర్తింపు మోసాలు ద్వారా బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.తక్షణ చర్యలు:తెలియని వ్యక్తులు భయపెడితే, ఫోన్ నంబర్ బ్లాక్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలి.వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటిపీ ఎవరితోనూ పంచుకోకూడదు.సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 ఫిర్యాదు చేయాలి.ఎస్పీ గారి హెచ్చరిక:"సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే, దోచుకున్న సొమ్మును తిరిగి రికవరీ చేసే అవకాశం ఉంది. అప్రమత్తత 'బంగారు సమయం' లో కీలకం."

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**